క్లుప్తంగా

సచివాలయ భవనం ప్రారంభం



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బ్రహ్మానందరెడ్డి

చినగంజాం: కొత్తపాలెం పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మాణం చేసిన సచివాలయ భవనాన్ని గ్రామ సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డి శనివారం ప్రారంభించారు. కొత్తపాలెం పంచాయతీ భవనంపైన మొదటి అంతస్తుగా నిర్మాణం చేసిన సచివాలయ భవనాన్ని ఆయన శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి బాబురావు, వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి,కామేష, తిరుపతిరెడ్డి, పేరి రెడ్డి, హిమబిందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం తహశీల్దార్‌గా కృష్ణకాంత్



కృష్ణకాంత్

వేటపాలెం: మండల తహశీల్దార్‌గా పీ కృష్ణకాంత్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన బాపట్ల కలక్టరేట్‌లో ఏడాగా పనిచేస్తూ బదిలీపై వేటపాలెం వచ్చారు. వేటపాలెం తహశీల్దార్‌గా పరిచేసిన అశోక్‌వర్ధన్ ఉద్యోగ విరమణ చేశారు. అప్పటి నుండి డీటీ ఇన్‌చార్జి తహశీల్దార్‌గా వ్యవహరిస్తున్నారు.

విద్యుత్ కార్యాలయంలో చోరీ

పర్చూరు (యద్దనపూడి): పర్చూరు విద్యుత్ కార్యాలయంలో ఐదురోజుల క్రితం దొంగతనం జరిగింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే విద్యుత్ కార్యాలయంలోని గది తాళాలు తీసి అందులో ఉన్న విలువైన రాగి వైర్లు, పైపులు, ఫీజులు, విలువైన సామగ్రిని తీసుకువెళ్లారు. వీటితో పాటు ఇతర విద్యుత్ పరికరాలు కూడా మాయమైనట్లు తెలుస్తోంది. దీనిని ఎవరికి తెలియకుండా అధికారులు జాగ్రత్త పడ్డారు. కానీ ఆనోటా ఈ నోటా విషయం బయటకు రావటంతో ఇప్పుడు అధికారులు తలలు పట్టుకున్నట్లు సమాచారం. దొంగిలించిన వస్తువుల విలువ సూమారు రూ.1.50 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఈ విషయంపై పర్చూరు ఏడీఈ రమేష్‌ను వివరణ కోరగా చిన్నచిన్న వైరు ముక్కలు పోవటం సహజంగా జరుగుతుందని విషయాన్ని తేలికగా కొట్టిపారేశారు. జరిగిన విషయం గురించి ఇప్పటి వరకు సీసీ పుటేజీలను పరిశీలించకపోగా కనీసం పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయలేదు. ఇదే విధంగా మరికొన్ని విద్యుత్ ఉపకేంద్రాల్లో కూడా జరుగుతున్నట్లు సమాచారం. దీర్ఘకాలంగా కార్యాలయంలో మూలనపడి ఉన్న వస్తువులను ఖర్చుల కోసం ఆశాఖకు చెందిన సిబ్బంది తీసుకువెళ్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యాభివృద్ధికి చేయూత



బహుమతులు, నగదు అందుకున్న విద్యార్థులు

బల్లికురవ: జన్మనిచ్చిన గ్రామంపై మమకారంతో విద్యాభివృద్ధికి చేయూత నివ్వటం తనకు ఎంతో ఆనందానిస్తుందని పారిశ్రామికవేత్త, వల్లాపల్లి గ్రామ వాసి బాదం బాలకోటిరెడ్డి అన్నారు. గ్రామంలోని ఎయిడెడ్ పాఠశాలలో 1 నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న 180 మంది విద్యార్థులకు శుక్రవారం తరగతుల వారీగా వివిధ పోటీ పరీక్షలు నిర్వహించి శనివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రాతి ముఖమండప నిర్మాణానికి విరాళాలు



అద్దంకి రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన రాతి ముఖమండప నిర్మాణానికి దాతలు విరాళాలు శనివారం అందజేశారు. వారిలో అద్దంకిలోని ప్రకాశం బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, రెసిడెన్షియల్ పాఠశాలల ఎస్ఎస్‌సీ బ్యాచ్ 1994–95 పూర్వవిద్యార్థులు రూ. 1 లక్ష, చిలకలూరిపేట మండలం కట్టుబడివారిపాలెం గ్రామానికి చెందిన కంచపు వెంకటకోటేశ్వరరావు, అంకమ్మ దంపతులు రూ.1 లక్షను దేవస్థాన అధికారికి అందజేశారు.

పది పరీక్షకు ఐదు పరీక్ష కేంద్రాలు

మార్టూరు: ఈనెల 18వ తేదీ సోమవారం ప్రారంభంకానున్న 10వ తరగతి పరీక్షలకు మండలంలో 1045 మంది విద్యార్థులు ఐదు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలకు హాజరు కానున్నట్లు ఎంఈవో ఎంసీహెచ్ వస్రాం నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్టూరు, ద్రోణాదుల, వలపర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మార్టూరులోని రాయల్ హైస్కూల్, శ్రీచైతన్య ప్రైవేటు పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

అమరజీవి పొట్టిశ్రీరాములు చిరస్మరణీయుడు



చీరాలలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళర్పిస్తున్న నాయకులు



కొడవలివారిపాలెంలో అమరజీవికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ బృందం



అద్దంకిలో పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నరసింహారెడ్డి



వేటపాలెంలో శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎస్సై సురేష్

- అమరజీవికి ఘననివాళులు
- ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

చీరాల టౌన్/వేటపాలెం/చీరాల రూరల్: అమరజీవి త్యాగాలు అజరామరమని ప్రతి ఒక్కరూ మహనీయుల అడుగుజాడల్లో పయనిచాలని వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ సూచించారు. అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతిని చీరాల్లో ఘనంగా నిర్వహించారు. ముక్కోణం పార్కు కూడలిలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుడి త్యాగఫలితంగానే స్వాతంత్ర్యం, ఆంధ్రరాష్ట్ర అవతరణ ఫలాలు లభించాయని, యువత మహనీయుల అడుగుజాడల్లో పయనించాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు, వస్త్ర వ్యాపారులు ఉన్నారు.

☛ వాకర్స్ ఇంటర్నేషనల్ ఎన్ఆర్అండ్‌పీఎం హైస్కూలు చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ముక్కోణం పార్కు సెంటర్లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి అసోసియేషన్ సభ్యులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ల గురుప్రసాద్ మాట్లాడారు. అనంతరం వాకర్స్ సభ్యురాలు ఇస్తర్ల సుభాషిణి ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలోని సీమాంక్ సెంటర్లోని తల్లి బిడ్డలకు, రోగులకు మూడు రకాల పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

☛ వేటపాలెం రైల్వే స్టేషన్ రోడ్డులో యూనియన్ బ్యాంక్ సెంటర్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్మృతి పరిరక్షణ సమితి, వాసవీ క్లబ్, వనిత వైష్ణవి క్లబ్ ఆధ్వర్యంలో ఎస్సై సురేష్ పూలమాళలు వేసి ఘనంగా నివాళలర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఎస్సై జీ సురేష్ మాట్లాడుతూ శ్రీరాములు త్యాగాన్ని మరువలేమన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రత్తి వెంకటసుబ్బారావు, జిల్లా కార్యదర్శి ఊటుకూరి వెంకట నాగ శ్రీనివాసరావు, వల్లం పట్ల మురళి కృష్ణమూర్తి పాల్గొన్నారు .

పొట్టిశ్రీరాముల త్యాగం ఆదర్శనీయం..

యద్దనపూడి/కారంచేడు: ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు ఆదర్శనీయులని వాసవిక్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పోలిశెట్టి హనుమంతురావు అన్నారు. పొట్టిశ్రీరాముల జయంతిని పురస్కరించుకొని వాసవీక్లబ్ యద్దనపూడి వారి ఆధ్వర్యంలో యనమదల ప్రాథమిక పాఠశాలలోని 100 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పంపిణీ చేశారు. అనంతరం పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

☛ కారంచేడు మండలంలోని కొడవలివారిపాలెం ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం ఏ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పీ బాబు, కే బాబ్జీ, ఎస్ వీరమస్తాన్, బీ శ్రీనివాసరావు, సీహెచ్ తిమోతీ, కే రాజు, పీ భానుప్రియ, సీహెచ్ కోటయ్య, పీ శ్రీనివాసులు, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరవలేనివని వైఎస్సార్ సీపీ నాయకుడు నరసింహారెడ్డి అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా స్థానిక పాత బస్టాండ్, గాంధీ బొమ్మ సెంటర్లలోని పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేష్, పార్టీ పట్టణ కన్వీనర్ కాకాని రాధ కృష్ణమూర్తి, కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



యద్దనపూడిలో పొట్టిశ్రీరాముల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

☛ రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటరలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు చిన్ని మురళీ, కోశాధికారి కొల్లా భువనేశ్వరీ, జ్యోతి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు



చీరాలలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేష్



శుభాకాంక్షలు తెలుపుకుంటున్న కరణం వెంకటేష్, యడం బాలాజీలు



కొరిశపాడులో కేక్ కట్‌చేస్తున్న నాయకులు

మేదరమెట్ల/చీరాల టౌన్: వైఎస్సార్ సీపీ శాసన సభ అభ్యర్థులను ప్రకటించగానే పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థిగా పానెం చిన హనిమిరెడ్డి ప్రకటించగానే పార్టీ శ్రేణులు కొరిశపాడులో కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అద్దంకిలో పార్టీ జెండా ఎగురవేస్తామని పేర్కొన్నారు. చీరాల ఎమ్మెల్యే అభ్యర్థిగా కరణం వెంకటేష్‌ను ప్రకటించడంతో ఆయన చీరాల పట్టణంలోని గణపతి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చీరాల: పర్చూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ చీరాల ఎమ్మెల్యే శాసన సభ్యుడు కరణం బలరామకృష్ణమూర్తిని, చీరాల వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌ను రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకటేష్ కూడా యడం బాలాజీకి అభినందనలు తెలిపారు.

సుందరమైన చీరాలగా తీర్చిదిద్దాం



హైడ్రాలిక్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ జంజనం, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేష్

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం

చీరాల టౌన్: మున్సిపాలిటీలో ఎక్కడా పనులకు అవాంతరాలు లేకుండా అన్నీ సదుపాయాలతో సుందరమైన పట్టణాన్ని తీర్చిదిద్దామని వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. శనివారం చీరాల మున్సిపాలిటీకి రూ.19.05 లక్షలతో కొనుగోలు చేసి స్ట్రీట్‌లైట్ రిపేర్లు, చెట్లు కత్తెరించే శక్తిమాన్ యంత్రం హైడ్రాలిక్ మిషన్‌ను ప్రారంభం చేశారు. కార్యక్రమానికి హాజరైన వెంకటేష్ మాట్లాడుతూ చీరాల మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో పనిచేస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో రాజీలేకుండా పనిచేస్తున్నామని అభివృద్ధిని చూసి అందరు వైఎస్సార్ సీపీకి మద్దతిచ్చి ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రజలు కృషి చేయాలన్నారు. మోడల్ చీరాలగా తీర్చిదిద్దేందుకు అన్నీ రకాల యంత్ర పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉన్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జైసన్‌బాబు, కమిషనర్ చక్రవర్తి, డీఈ ఐసయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఉన్నారు.

అభివృద్ధి పనులు అభినందనీయం



సామాజిక భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

బల్లికురవ: ఎస్సీ కాలనీ వాసుల సామాజిక అవసరాల నిమిత్తం సామాజిక భవనం నిర్మాణం చేపట్టి తక్షణమే పూర్తి చేయంటం అభినందనీయంమని బల్లికురవ ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, జెడ్పీటీసీ చింతల అంజలి శ్రీనివాస్ అన్నారు. బల్లికురవలోని ఎస్సీ కాలనీ (మాలపల్లె)కు రూ. 15 లక్షలు సామాజిక భవనానికి జిల్లా పరిషత్ నిదుల నుంచి మంజూరవగా నిర్మాణ పనులు పూర్తయి శనివారం శిలాఫలక ఆవిష్కరణతో లాంఛనంగా ప్రారంభించారు. గ్రామాలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయని రాబోయో రోజుల్లో కూగా సంక్షేమ పథకాలు అన్ని అర్హులందరికి అందాలంటే రెండు ఓట్లు బటన్ నొక్కి ఫ్యాన్‌గుర్తుకు వేయాలన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధిలో భాగంగా ఆపదలో ఉన్నవివిధ గ్రామాలకు చెందిన వారికి చెక్కులు అందజేశారు. కార్యక్రమాల్లో మండల కన్వీనర్ ముద్దపాటి శంకర్, వల్లాపల్లి సొసైటీ అధ్యక్షుడు మంచాల శ్రీనివాసరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ శ్రీనువలి, స్థానిక నేతలు మద్దినేని అశోక్, షేక్ ఖాదర్, తంగిరాల అయ్యన్న, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దాతల సాయం మరువలేనిది



వంటశాలను ప్రారంభిస్తున్న దాత జయరామకృష్ణ, ఉపాధ్యాయులు

యద్దనపూడి: గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సాయం మరువలేనిదని హెచ్‌ఎం రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని అనంతవరం గ్రామంలోని కొల్లా వీరవసంతరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంటగది ఆధునీకరణలో భాగంగా మద్దినేని బ్రహ్మానందం, శకుంతల జ్ఞాపకార్థం వారి కుమారుడు జయరామకృష్ణ రూ. 1లక్షతో వంటగది చుట్టూ రేకులషెడ్డు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కొల్లా వెంకటరమణ, తేళ్ల చుక్కయ్య, జీ సుబ్బారావు, మురుకొండ రోశయ్య, మానుకొండ రామేశ్వరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

జే.పంగులూరు: మండల పరిధిలోని రేణింగవరం పార్టీ కార్యాలయంలో శనివారం సీఎం సహాయనిధి చెక్కులను మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జం శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్‌ను లబ్ధిదారులు సద్వినయోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పులికం కోటిరెడ్డి, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు లోకిరెడ్డి కృష్ణారెడ్డి, రమణారెడ్డి, గొట్టిపాటి రవీంద్ర, ఎంపీటీసీలు గంగాధర్, సర్పంచ్ సాంబశివరావు, రైతు సంఘనాయకులు రామాంజినేయులు, ముప్పనేని శ్రీను, తిరపతయ్య, రావూరి శ్రీను, గంగాధర్, ముళ్లూరి వెంకటేశ్వర్లు, తిరుమల రాజు, అడ్డగడ ఆంజనేయులు, గోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, పవన్‌రెడ్డి, సర్పంచ్ హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ కాశిరెడ్డి, ఎంపీటీసీ సామ్రాజ్య పాల్గొన్నారు.

పర్చూరు (యద్దనపూడి): ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని పర్చూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. శనివారం ఆయన నియోజకవర్గంలోని ఆరుమండలాల పరిధిలోని 13 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఇప్పటి వరకు నియోజవర్గంలో రూ. 7.20 కోట్లకు పైగా ఆర్థికసాయం అందజేశామన్నారు.

మజ్జిగ పంపిణీ చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ పంపిణీ చేస్తున్న డీఎం శ్యామల

చీరాల టౌన్: ప్రయాణికుల సౌకార్యార్థం మజ్జిగ చలివేంద్రాన్ని శనివారం డిపో మేనేజర్ శ్యామల ప్రారంభించారు. ఈ చలివేంద్రం వాసవీ క్లబ్ ఏర్పాటు చేసింది. ప్రయాణికులకు ఎండ నుంచి కాస్త ఉపశమనం పొందడానికి ఈచలివేంద్రం ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.

ఎన్నికల షెడ్యూల్‌తో అమల్లోకి కోడ్



ఎన్నికల కోడ్ నేపథ్యంలో నేతల విగ్రహాలకు ముసుగు వేసిన అధికారులు

చినగంజాం: ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో కోడ్ అమలులోకి వచ్చిందని.. అధికారులు అప్రమత్తం కావాలని ఎంపీడీఓ యూబీ వరప్రసాదరావు సూచించారు, శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మండలంలోని మండలరిషత్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నిబంధనల అమలుపై వారికి ఆదేశాలు ఇచ్చారు. పబ్లిక్ స్థలాలు, ప్రభుత్వ భవనాలపై ఉన్న రాజకీయ నాయకుల చిత్రపటాలు, సందేశాలు ,ఫ్లెక్సీలు, హోర్డింగులు, జెండాలు, బ్యానర్‌లు తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. రోబోయే 24 గంటల్లోపు వాటిని తొలిగించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ప్రైవేట్ స్థలాల్లో వారి ఇష్ట పూర్వకంగా పెట్టుకుని ఉంటే అవి అభ్యర్థుల ఎన్నికల ఖర్చు కింద పరిగణించబడతాయని వారి ఇష్టం లేకుండా అమర్చినట్లయితే వాటిని తొలగించాల్సిందిగా సూచించారు. వీరితో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం, స్టాటికల్ సర్వైలెన్స్ టీం, వీడియో వ్యూయింగ్ టీంలకు కూడా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు గుర్తిస్తే వాటిపై చర్యలు తీసుకోవాల్సిందిగా వారికి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నియమావళిని గురించి రాజకీయ పార్టీలు, సిబ్బందికి కూడా వివరించడం జరుగుతుందన్నారు. వలంటీర్‌లు ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందుకున్న దృష్ట్యా వారు కూడా రాజకీయ పార్టీల కార్యకలాపాల్లో పాల్గొనకూడదని వారికి ఆదేశాలు జారీ చేశారన్నారు.

బల్లికురవ: సార్వత్రిక ఎన్నికలకు సంబందించి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఎన్నికల నియమావళి పాటించాలని ఎంపీడీవో హనుమారెడ్డి కోరారు. స్థానిక పరిషత్ కార్యాలయంలో శనివారం 20 సచివాలయాలోని పంచాయితీ సెక్రటరీలు,వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, మహిళా పోలీసులు ఎన్నికల నియమావళిపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు.

రాజీ మార్గంలో కేసుల పరిష్కారం



కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తి శాంతి

చీరాల రూరల్: లోక్ అదాలత్‌ల ద్వారా రాజీ మార్గంలో కేసులను పరిష్కారం చేసుకుంటే డబ్బుతో పాటు సయమాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని శనివారం స్థానిక కోర్టు భవన సముదాయంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడారు.

అదాలత్‌లో 110 కేసులు పరిష్కారం అయ్యాయని ఆమె తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులుగా సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహానా వ్యవహరించారు.

పర్చూరు (యద్దనపూడి): పర్చూరు కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 45 కేసులు పరిష్కరించినట్లు సీనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి తెలిపారు. ఇందులో పలు సివిల్, క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శాంతి, న్యాయవాదులు, అర్జీదారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన మాజీ సర్పంచ్ కుమారులు



పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వైవీ సుబ్బారెడ్డి

సంతమాగులూరు (అద్దంకి రూరల్): సంతమాగులూరు మాజీ సర్పంచ్ స్వర్గీయ గడ్డం వెంకటరెడ్డి (లిక్కి వెంకటరెడ్డి) కమారులు సుబ్బారెడ్డి, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి పెదనాన్న గడ్డం సత్యనారాయణ రెడ్డి అనుచర వర్గం సంతమాగులూరు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కైపు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి సమక్షంలో శనివారం పార్టీలో చేరారు. వారందరికి వైవీ సుబ్బారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ జగనన్న ను మళ్లీ తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కృషి చేయాలని అద్దంకి అభ్యర్థి పానెం చినహనిమిరెడ్డి గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

200 మందికి వైద్య పరీక్షలు

యద్దనపూడి: మండలకేంద్రమైన యద్దనపూడిలో కారంచేడు ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకుడు రావూరి వేణుబాబు సహాయ సహకారాలతో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో 220 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి 106 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి మయాంక, కోఆర్డినేటర్ వై. వెంకట్,ఆడ్మిన్ శివనరేష్, టెక్నిషియన్స్ బాషా, మంజు బార్గవి, స్టాఫ్ సామ్రాజ్యం, మణికంఠ, నాగరాజు, సీతమ్మ వైఎస్సార్‌సీపీ నాయకులు నన్నపునేని వేణుబాబు, లక్ష్మయ్య, వీరేంద్ర, జయప్రకాష్, అంకినీడు, బుడే, జి. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.